తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
05 సెప్టెంబర్ 2026
పేజీలు : 8


Follow :

# అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అన్ని చర్యలు

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి)** రఘునాథపాలెం మండల ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వంఅన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం పుఠానితాండ గ్రామంలో పుఠానితాండ జెడ్ పీ రోడ్డు నుండి రేపల్లెవాడ తాండ వరకు రూ. 330.92 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్నినో దృష్ట్యా తీవ్ర వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, అల్ప వర్షపాతం వుందని, రైతులు సాంప్రదాయ పంటల కంటే తక్కువ కాలపరిమితి కలిగిన పంటలు సాగుచేయాలన్నారు. ఆయిల్ పామ్, మిర్చి, కూరగాయల సాగు తో లాభాలొస్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఎకరాకు రూ. 50,000 వరకు ప్రోత్సాహకం, అంతరపంటగా కూరగాయలు వేస్తే అదనంగా రూ. 2,000తో పాటు ఉచితంగా డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా 40 ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంత్రి వివరించారు. మంచుకొండ ద్వారా నీటి విడుదల కు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. బొగ్గువాగు ప్రాజెక్టు ద్వారా దాదాపు రూ. 100 కోట్ల వ్యయంతో పైప్‌లైన్ల ద్వారా చెరువులను నింపే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు అన్నారు. చెరువులు నిండటం వల్ల భూగర్భ జలాలు పెరిగి, రైతుల బోర్లకు నిరంతర నీటి సరఫరా అందుతుందని మంత్రి తెలిపారు. పోడు భూములకు పట్టాలు పొందిన రైతులకు బోర్లు, విద్యుత్ కనెక్షన్లు, సోలార్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 10 న సమస్య ఉన్నవారు దరఖాస్తు చేయాలన్నారు. మండలంలోని పొలాల దారులు, గ్రామిణ రహదారుల అభివృద్ధికి రూ. 100 కోట్ల ప్రతిపాదనల్లో భాగంగా రూ. 75 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే దాదాపు 200 రోడ్లకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. నూతనంగా ఏర్పాటైన రఘునాథపాలెం మండలానికి తహశీల్దార్ కార్యాలయం, ఇతర మండల స్థాయి కార్యాలయాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి అన్నారు. గిరిజన విద్యార్థుల కోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' పాఠశాలను త్వరలోనే ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఇంటీగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు జరుగుతున్నాయని,

**వార్తా లోపలి పేజీలో**



### హుజూర్‌నగర్‌లో 170 క్వింటాళ్ల

# రేషన్ బియ్యం పట్టివేత

### ఇద్దరు అరెస్ట్, రిమాండ్



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను హుజూర్ నగర్ సీఐ చరమందరాజు ఆధ్వర్యంలో ఎస్ఐ చలికంటి నరేష్ అరెస్టు చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదవరాయనిగూడెం రేషన్ డీలర్ షేక్ బాషా, మఠంపల్లి మండలం రామచంద్రపురంకు చెందిన అంగోతు బాబు కలిసి హుజూర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో రేషన్ కార్డుదారుల నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి ఆంధ్రాకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో 02.09.2026న మధ్యాహ్నం ఎపి-24టిబి-3479 లారీలో 340 బస్తాలు (170 క్వింటాళ్లు) తరలిస్తుండగా సివిల్ సప్లై ఆర్ ఐ గిరి ప్రసాద్ గుర్తించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన హుజూర్‌నగర్ ఎస్ఐ చలి కంటి నరేష్ నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

### పోలవరం ముప్పుపై

# కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం

- గోదావరి పరివాహక ప్రాంతాల భద్రతపై సమగ్ర పునఃపరిశీలన అవసరం
- తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి కేంద్ర పెద్దలను కలుస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భద్రాచలం సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** ఆలయ సమీక్ష అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోలవరం ప్రభావంపై ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం, నిర్లక్ష్య వైఖరి కారణంగానే భవిష్యత్‌లో తెలంగాణకు పోలవరం ముప్పు పొంచి ఉందని ఆరోపించారు. రాష్ట్ర విభజన అనంతరం అప్పటి ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు, భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామపంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్‌లో పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణ పరిస్థితులతో పోలిస్తే 20 నుంచి 25 అడుగుల వరకు అదనపు వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వరద పరిస్థితులు లేకపోయినా, భవిష్యత్ ముప్పును ముందుగానే అంచనా వేసి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే తెలంగాణలో ముంపునకు గురయ్యే ప్రాంతాల భద్రతను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశంపై గతంలో కేంద్ర జల సంఘం, ఇతర కేంద్ర సంస్థల దృష్టికి తీసుకెళ్లినా తగిన స్పందన రాలేదన్నారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరివాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలసి పోలవరం ప్రభావంతో తెలంగాణలో ఏర్పడే వరద ముప్పును వివరించి, ప్రాజెక్టు ప్రభావంపై పునఃపరిశీలన చేయాలని కోరనున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో బి రాహుల్ పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి అందుబాటులో పోలీసు సేవలు

- కేసుల దర్యాప్తు వేగవంతం
- కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి
- వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రతా చర్యలు
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ




**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ కె.నరసింహ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసుల తీరుతెన్నులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, కోర్టు కేసుల పరిస్థితి, అట్రాసిటీ కేసులు, సెంటర్ కంప్లైంట్ సెల్ పిర్యాదులు, 30 రోజుల్లో ఛార్జ్ షీట్ దాఖలు, పొక్సో కేసుల దర్యాప్తు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో నమోదవుతున్న కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దర్యాప్తులో జాప్యం లేకుండా కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశిత సమయంలో దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ కేసులకు సంబంధించిన వివరాలను నిరంతరం సమీక్షిస్తూ, కేసుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణ, కేసు డాక్యుమెంటేషన్, కోర్టు విచారణకు అవసరమైన సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

**పోక్సో కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి..**

పోక్సో కేసుల్లో దర్యాప్తును అత్యంత ప్రాధాన్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, నిర్ణీత సమయంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు.

**వినాయక చవితి ఉత్సవాలపై ముందస్తు ప్రణాళిక..**

రానున్న వినాయక చవితి ఉత్సవాలు, వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా

**మిగతా 2లో**

# అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అన్ని చర్యలు

ఇందులో ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉంటుందని అన్నారు. స్వామినారాయణ స్కూళ్లలో స్థానిక పేద పిల్లలకు 10% ఉచిత సీట్లు లభించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పిల్లలను మంచిగా చదివించాలని, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.నిరుపేదలు, గుడిసెలలో నివసించే వారిని గుర్తించి వారికి ప్రాధాన్యత క్రమంలో 'ఇందిరమ్మ ఇళు ్ల' మంజూరు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవానికి అందేలా సర్పంచులు, అధికారులు సమన్వయం తో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని, మంత్రుల చొరవతో పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవుతున్నాయని తెలిపారు. ఇతర జిల్లాల్లో పనిచేసిన అనుభవంతో పోలిస్తే, ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా, పారదర్శకంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాకు భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.

ఆర్వోఎఫ్ఆర్ పటా కలిగిన భూమి యజమానులకు బోర్ వెల్ తవ్వుకోవడానికి అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా బోర్ వెల్ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న రోజే పరిశీలించి, అనుమతులు ఇచ్చేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10 న మండల కార్యాలయంలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి అనూప్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డీసీవో గంగాధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, పిఆర్ ఈఈ మహేష్ బాబు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్ మూడ్ చిన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజే ఏ)జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ ఖాసీం



ఖమ్మం, (జనంసాక్షి) తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ సయ్యద్ ఖాసీం( అక్షిత దిన పత్రిక బ్యూరో చీఫ్ ) నియమితుల య్యారు. టీజేఏ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా టీజేఏ జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నాగ స్వామికి టీజేఏ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



## ఎస్సీ కాంప్లెక్స్ బాలుర హాస్టళ్లలో విద్యార్థులకు ధ్యాన శిక్షణ

ఖమ్మం, (జనంసాక్షి) : సుషుమన్ క్రియా యోగా, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఎస్సీ కాంప్లెక్స్ బాలుర హాస్టళ్లలో విద్యార్థులకు ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షకులు శ్రీలత, లత నేతృత్వంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ముద్రలు, శ్వాసాభ్యాసం, నిద్రకు సంబంధించిన పద్ధతులు, ఓంకారం, ధ్యానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వివిధ ధ్యాన పద్ధతులను విద్యార్థులకు ప్రత్యక్షంగా నేర్పించారు. ధ్యానం ద్వారా ఏకాగ్రత పెంపొందించుకోవడంతో పాటు మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనా విధానం అభివృద్ధి చెందుతాయని శిక్షకులు వివరించారు. విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం ధ్యానానికి కేటాయించడం వల్ల చదువుపై దృష్టి, మానసిక ఆరోగ్యం మెరుగుపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమ అధికారులు కోటపాటి రుక్మారావు, ఎన్. రమేష్‌తో పాటు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్ - గాదంశెట్టి ప్రసన్న లక్ష్మి

చర్ల, (జనంసాక్షి) :



విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని గాదంశెట్టి ప్రసన్న లక్ష్మి అన్నారు. చర్ల పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నరసింహారావు – ప్రసన్న లక్ష్మి దంపతుల కుమారుడు నరసింహదేవ జన్మదినం సందర్భంగా గురువారం చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలోని కొమరం భీం, శబరి బాలికా నిలయ విద్యార్థులకు 50 కేజీల బియ్యం, భోజనం, బిస్కెట్లు, పెన్నులు, పండ్లు అందజేశారు.ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసన్న లక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సంస్థ ద్వారా ఆదివాసీ చిన్నారులకు విద్యను అందించడం సంతోష కరమని అన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను జారవిడవకుండా సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థి నిలయానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కావని, కేవలం దాతల సహకారంతోనే నడుస్తుందని వివరించారు. దాతల నుండి నేరుగా నగదు సేకరించకుండా వారి ద్వారానే వస్తు రూపేణా సేకరిస్తున్నామని తెలిపారు. ప్రసన్న లక్ష్మి దంపతులు వివిధ సందర్భాలలో విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరమని అన్నారు పేద ఆదివాసీ విద్యార్థులపై ఈ దంపతులు చూపుతున్న ప్రేమాభిమానాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, గాదంశెట్టి సుధారాణి, నంబూరి అశ్వని, లక్ష్మి నరసింహ దివిత, లక్ష్మశ్రీ, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి పౌరుడికి అందుబాటులో

# పోలీసు సేవలు

ముందస్తు ప్రణాళి కతో భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ముఖ్య పట్టణాలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నిమజ్జన ప్రదేశాలను ముందుగానే గుర్తించి అవసరమైన పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ మ్యాప్, పార్కింగ్, ప్రజల రాకపోకలు వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.వినాయక మండపాల ఏర్పాటు విషయంలో నిర్వాహకులు సంబంధిత నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు, విద్యుత్ సౌకర్యాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకునేలా చూడాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, పోలీస్ టెక్నాలజీ, కమ్యూనికేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాతోనీ లిఫ్ట్ ట్రాన్స్ఫారంలు సత్వరమే ఏర్పాటు చేయండి- సండ్ర

### బిఆర్ఎస్ నాయకులతో ఐబిడిఈ రామారావుకు సండ్ర వినతిపత్రం



పెనుబల్లి, సెప్టెంబర్4 (జనంసాక్షి) దొంగలు దొంగిలించిన రాథోని ఎత్తిపోతల పథకాల రెండు ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను త్వరితగతిన ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని శుక్రవారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య బిఆర్ఎస్ నాయకుకులు, పెనుబల్లి రైతులతో కలిసి ఐబిడిఈ సిహెచ్ రామారావు కు వినతి పత్రం అందించారు. దొంగలు ట్రాన్స్ఫార్మర్లు ఎత్తుకు వెళ్ళిన కారణంగా అర్ధాంతరంగా ఆగిపోయిన రాతోని ఎత్తిపోతల పథకాన్ని సాధ్యమైనంత త్వరలో పనిచేసే విధంగా చేసి పెనుబల్లి రైతాంగంతో పాటురాతోనిఎత్తిపోతల పథకం ఆయకట్టు గ్రామాలైన సుమారు ఐదునుండి ఆరు గ్రామాల రైతులను ఆదుకోవాలని డిఈని సండ్ర కోరారు.సండ్ర వెంట మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట రావు, నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, మాజీ జెడ్పిటిసి చెక్కి లాల మోహన్ రావు, లక్కినేని వినీల్, పెనుబల్లి సర్పంచ్ బానోతు పాప. కాకా సీతారాములు,మల్లెల సతీష్ తదితరులు ఉన్నారు.

## శిరీషకు న్యాయం చేయాలి.. నిందితులను కఠినంగా శిక్షించాలి

### గొందిగూడెం కొత్తూరులో యువసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



అశ్వాపురం, సెప్టెంబర్ 4 (జనంసాక్షి): ములకలపల్లి మండలానికి చెందిన ఊకె శిరీష మృతి ఘటనపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వాపురం మండలం గొందిగూడెం కొత్తూరులో యువసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బండ్ల మణిరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణిరత్నం మాట్లాడుతూ మహిళలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ఆదివాసీ మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. శిరీష మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులుగా తేలిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి తగిన న్యాయం, భరోసా కల్పించాలని కోరారు. ఘటనకు సంబంధించి నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై వేగవంతమైన విచారణ జరిపి, దోషులుగా తేలితే కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో యువసేన నాయకులు, యువతీ యువకులు పాల్గొని శిరీషకు నివాళులర్పించారు.

## చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను రిమాండ్ కు తరలింపు

అడ్డగూడూర్/సెప్టెంబర్ 04(జనం సాక్షి )



తాళాలు వేసిన ఇండ్లలో గ్యాస్ సిలిండర్లు ఇత్తడి వస్తువులు మరియు ఇనుప వస్తువులు మొదలైనవి దొంగతనంగా తీసుకెళ్లి అమ్ముకుని జీవనం సాగిస్తున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామం లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 3-9-2026 గురువారం రోజున మలిపెద్ది సోమక్క లి/సీ ముత్తయ్య (లేటు )వయస్సు 65 గ్రామం కోటమర్తి తన ఇంట్లో గ్యాస్ సిలిండర్ పోయిందని తన ఇంటి పక్కన ఉండే వెంకటేష్ ఏ వెంకన్నలపై అనుమానం ఉందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ చేస్తుండగా వెంకటేష్ మరియు పరశురాములు కోటమర్తి లో అనుమానస్పదంగా ఉండి తమ వద్ద ఉన్న సిలిండర్ను అమ్మే ప్రయత్నం చేస్తుండగా పోలీసు వారు పట్టుకొని విచారించగా ఇద్దరు కొంతకాలంగా గ్రామంలో తాళాలు వేసిన ఇండ్లలో సిలిండర్లు, ఇత్తడి సామాన్లు, ఇనుప సామాన్లు దొంగిలించి తిరుమలగిరిలో అమ్ముతున్నామని ఒప్పుకోగా వారి వద్ద నుండి 3 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.వారి వివరాలు పులిమామిడి వెంకటేష్ వా/సీ లక్ష్మయ్య వయసు 24 వృత్తి కూలి గ్రామం కోటమర్తి మరియుబూర్గుల పరశురాములు వా/సీ పాపయ్య వయసు 32 వృత్తి గ్రామ పంచాయతీ సిబ్బంది గా పనిచేస్తున్నాడని అడ్డగూడూర్ పోలీసులు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఏడకడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## కొత్త లింగాలలో బిఆర్ఎస్ నిరసన ప్రదర్శన 'వంటా-వార్పు'

**కామేపల్లి,సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**
ప్రజా సమస్యలను గాలికి వదిలి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి నాయకులు కార్యకర్తలు తీసుకెళ్లాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ తాత మధు సూదన్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను నిరసిస్తూ శుక్రవారం మండలంలోని కొత్త లింగాల గ్రామంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున 'వంటావార్పు' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలు 420 గా మిగిలిపోయాయని కాంగ్రెస్ పాలకులు అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలనుండీ తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు విసుగు పోయి ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పాలకలను అడుగడుగునా నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల?మాజీ అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య సర్పంచులు జాటోత్ లూసి, ధరావత్ నాగమణి ధారావత్ నాగమణి,మలోత్ కిషన్ నాయక్,పడిగ నాగమణి, కామేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ తీర్థాల చిదంబర రావు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెంపాటి శ్రీనివాస రావు, సతాకోటి హనుమంతరావు, ఒడియాల కృష్ణారెడ్డి, సామ మోహన్ రెడ్డి, కాత్రాల రాంబాబు, ఆదూరి ప్రసాద్ చిప్పలపల్లి శ్రీనువాస్ రాయల చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

○ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి : మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 04 (జనంసాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట కార్యక్రమం నాలుగో రోజు బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలో కొనసాగింది. లక్ష్మీపురం గ్రామంలోని జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయం లో మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అధ్య క్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పింఛన్ వంటి హామీలను అమలు చేయాల్సి ఉందన్నారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆడబిడ్డల వివాహా లకు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.12 వేల కోట్ల మేర ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న బకాయి లను, హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టౌన్, యూత్ అధ్యక్షులు, మహిళా నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ఘాటు సవాల్

## అబద్ధాల ప్రచారం మానండి.. దమ్ముంటే వైరా రింగ్ సెంటర్‌కు రండి ప్రతి లెక్కా ప్రజల ముందు పెడతాం: పమ్మి అశోక్

**వైరా జనంసాక్షి సెప్టెంబర్ 4**
వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన విమర్శలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.నిన్న కొనిజర్లలో కూర్చొని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టారాజ్యంగా మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ఇప్పుడు అధికారం పోయిన తర్వాత మైకుల ముందు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది. మీరు విసిరిన సవాలును కాంగ్రెస్ పార్టీ స్వీకరిస్తోంది. దమ్ముంటే వైరా నియోజకవర్గ రింగ్ సెంటర్‌కు రండి.. మేము మా ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి వస్తాం. తడి బట్టలతో ప్రమాణం చేయడానికైనా సిద్ధం. మీరు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతాం.. ప్రతి లెక్కను ప్రజల ముందే పెడతాం" అని పమ్మి అశోక్ సవాల్ విసిరారు.రుణమాఫీపై మాట్లాడే ముందు బీఆర్ఎస్ తమ గతాన్ని గుర్తు చేసుకోవాలి



"రైతు రుణమాఫీ గురించి మాట్లాడే ముందు బీఆర్ఎస్ నాయకులు తమ పదేళ్ల పాలనలో ఏం చేశారో గుర్తు చేసుకోవాలి. రూ.1 లక్ష రుణమాఫీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక రైతులను బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిప్పిన చరిత్ర మీదే. రైతుల కన్నీళ్లకు కారణమైన మీరు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది" అని ఆయన తీవ్రంగా విమర్శించారు."కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల లోపు రైతు రుణమాఫీ అమలు చేసింది. దీనిపై మీకు అనుమానం ఉంటే రండి.. రైతుల దగ్గరకు తీసుకెళ్లి చూపిస్తాం. కాగితాల మీద కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలను చూపిస్తాం" అని అన్నారు.గోదావరి జలాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి.వైరా నియోజకవర్గానికి గోదావరి జలాలు రాలేదంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను పమ్మి అశోక్ తీవ్రంగా ఖండించారు."గోదావరి జలాలు రాలేదని చెప్పడం మీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. వైరా నియోజకవర్గానికి తలమానికమైన రిజర్వాయర్ వద్దకు రండి. గోదావరి జలాలు ఎలా వచ్చాయో, ఎక్కడికి చేరాయో ప్రత్యక్షంగా చూపిస్తాం. ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధాల ప్రచారం ఇకనైనా ఆపండి" అని హెచ్చరించారు.అప్పుల కుప్పను మిగిల్చి.. ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శలా?
"బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల ఊబిలోకి నెట్టారు. లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారు. ఆ అప్పులకు వడ్డీలు కడుతూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తోంది. అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది. మీరు చేసిన అప్పులకు మేము వడ్డీలు కడుతూ, మీరు చేయలేని సంక్షేమాన్ని మేము చేస్తుంటే.. మాపై విమర్శలు చేయడానికి మీకు సిగ్గు ఉండాలి" అని పమ్మి అశోక్ ఘాటుగా వ్యాఖ్యానించారు.3650 రోజులు అధికారంలో ఉండి ఏం చేశారు?
"దాదాపు 3650 రోజులు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో రాష్ట్ర ప్రజలకు తెలుసు. పదేళ్ల పాలనలో చేయలేనివి కాంగ్రెస్ 1000 రోజుల్లో చేయగలిగితే.. మీ పదేళ్ల పాలనకు, మా 1000 రోజుల పాలనకు తేడా ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నారు.
"అధికారం ఉన్నప్పుడు ప్రజల సమస్యలు కనిపించలేదు. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత ప్రతి విషయంపై మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. ప్రజలు మీ మాటలను నమ్మే రోజులు ఎప్పుడో పోయాయి. ఎన్నికల్లో ఎందుకు మిమ్మల్ని తిరస్కరించారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి" అని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.బురద చల్లాలని చూస్తే.. నిజాలు బయటపెడతాం"కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంత బురద చల్లాలని చూసినా మీ చేతులకే అంటుకుంటుంది. ఎందుకంటే ప్రజలు వాస్తవాలను చూస్తున్నారు. సోషల్ మీడియాలోనో, సభల్లోనో ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజల కళ్లను మోసం చేయలేరు" అన్నారు.
"ఇక మైకుల ముందు సవాళ్లు విసరడం కాదు.. తేదీ, సమయం చెప్పి వైరా రింగ్ సెంటర్‌కు రండి. మేము సిద్ధంగా ఉన్నాం. మా ఎమ్మెల్యేలు, మంత్రులను తీసుకొస్తాం. అడిగిన ప్రతి అంశంపై ఆధారాలతో సమాధానం చెబుతాం. మీ పాలనలో ఏం జరిగింది.. కాంగ్రెస్ పాలనలో ఏం జరుగుతుందో ప్రజల మధ్యలోనే తేల్చుకుందాం" "బీఆర్ఎస్ నాయకులు ఇకనైనా చవకబారు రాజకీయాలు, అబద్ధాల ప్రచారం మానుకోవాలి. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఇక సాగవు. వైరా ప్రజలు ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు మాటలు మాత్రమే చెబుతున్నారో ఇప్పటికే గుర్తించారు. ప్రజల తీర్పును గౌరవించి వాస్తవాలు మాట్లాడటం నేర్చుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచిస్తున్నాం" అని పమ్మి అశోక్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకుల డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పణితి శ్రీనివాస్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కొట్టే రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వంకుడోతూ భిక్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, అష్టగుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు పటేల్, తెళ్ళూరి వీరయ్య, తోటకూర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు....

# మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం!

## - ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి - భద్రాచలంలో బీఆర్ఎస్ మహిళా విభాగం నిరసన



**భద్రాచలం సెప్టెంబరు 04 (జనంసాక్షి)**
ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని విమర్శించారు. కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని, చదువుకున్న ప్రతి విద్యార్థినికి స్కూటీ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మహిళలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. హామీల అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని బీఆర్ఎస్ నాయకులు నినదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్‌కుమార్, కొల్లం జయప్రేమ్‌కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్ కావూరు గోపి, మన్మధ, ప్రసాద్, సాయిబాబా, అయినాల రామకృష్ణ, గోసుల శ్రీనివాస్, రవి, మండల మహిళా నాయకురాలు ఎండీ ముంతాజ్, తెల్లం కామేశ్వరి, కనితి రాధా, మీడియం నాగమణి, ఏలూరి ప్రియాంక, ఏనిక శిరీష, మదారి, రహిమాన్, ఖాదర్‌బీ, బోడామణి, సుశీలమ్మ, సలోమి తదితర మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాటల గారడి కాంగ్రెస్ ప్రభుత్వం నీతులు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఆరు గ్యారంటీలు ఏమైపోయాయి

## మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రహదారిపై వంటావార్ప

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని రహదారిపై కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో వంటావార్పు ఏర్పాటు.ఆళ్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాయం నరసింహారావు,మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, ఆళ్లపల్లి,గుండాల ఉమ్మడి మండలాల కోఆపరేటివ్ చైర్మన్ గొగ్గలరామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీల హామీలతో వ్యవసాయ రైతన్నలను,మహిళలను,నిరుద్యోగులను, ఉద్యోగులను, ప్రజలను మోసం చేసి ప్రభుత్వంలోకి వచ్చి ఆరోగ్యారంటీల పథకాలను తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు,బిఆర్ఎస్ పార్టీపై నాయకులపై రోజు లేవగానే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి,మంత్రులు,ఎమ్మెల్యేలు,నాయకులు తిట్టడానికే పదవులు తీసుకుని ప్రజలను వంచించి కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో. సర్పంచ్ ఈసం రుక్మిణి,ఉప సర్పంచ్ సయ్యద్ ఆరిఫ్,ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, ఆదాం,నరెడ్ల ప్రవీణ్ కుమార్,ఖయ్యూం,తాటి నాగేశ్వరరావు,కొమరం వెంకటేశ్వర్లు, కల్తీ నాగేశ్వరరావు,వేమూరి రాంబాబు,రాము,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ప్రభుత్వం రూ.26 వేల వేతనం చెల్లించాలి

## ఐఎఫ్టియు జనరల్ బాడీ సమావేశంలో నాయకుల డిమాండ్



**కామేపల్లి,సెప్టెంబర్ 4(జనం సాక్షి):**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కార్యకర్తల పట్ల సవతి తల్లి ప్రేమను వలకబోస్తున్నాయని, తక్షణమే సమాన పనికి సమాన వేతనం కింద రూ.26,000 చెల్లించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి బి. భాస్కర్,భారత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం లోని కొత్త లింగాల క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రగతిశీల అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు.సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొబైల్ యాప్ లను రద్దు చేయాలని, పెన్షన్, భవిష్య నిధి, వైద్య సౌకర్యాలు కల్పించడంతో పాటు విరమణ పొందిన వారికి రావలసిన ప్రయోజనాలను వెంటనే జమ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి పని గంటలను పెంచడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తాతా సత్యనారాయణ, ఉమా, కవిత, సుగుణ, ఉమాశంకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంకు సహకారం అందిస్తాం

## ○ రెడ్‌క్రాస్ ప్రతినిధి డాక్టర్ ఎస్ఎల్‌కాంతారావుతో మంత్రి పొంగులేటి



**భద్రాచలం సెప్టెంబరు 04 (జనంసాక్షి)**
పాల్వంచ మండలంలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజ్ఞప్తిపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు శుక్రవారం భద్రాచలం వచ్చిన మంత్రికి రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. వైద్య సేవలను గిరిజన ప్రాంతాలకు విస్తరించేందుకు ఈ కేంద్రాల ఏర్పాటు అవసరమని వారు వివరించారు. దీనిపై మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్ అంకిత్ ను తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెడ్ క్రాస్ సొసైటీకి పాల్వంచ మండలంలో 10 కుంటల భూమిని కేటాయించినట్లు ప్రతినిధులు తెలిపారు. అక్కడ 2,200 చదరపు అడుగుల భవనం నిర్మాణానికి సుమారు రూ.1.50 కోట్ల వ్యయం అవుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటికి రెడ్ క్రాస్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ డా. ఎస్ .ఎల్ . కాంతారావుతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా సపావట్ కిషన్

## టేకులతండా గిరిజన సంక్షేమ పాఠశాల కు అరుదైన గౌరవం

## అంకితభావంతో విద్యాసేవలు అందించినందుకు గుర్తింపు



**కామేపల్లి, సెప్టెంబరు 4(జనంసాక్షి):**
గిరిజన సంక్షేమ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి పునాది వేస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వామిగా నిలిచిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ "ఎంఏ బీఈడీ" ప్రతిష్టాత్మక తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. కామేపల్లి మండలం టేకులతండా జీపీఎస్ పాఠశాలలో సేవలు అందిస్తున్న ఆయనను ప్రభుత్వం ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.

**విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా..**
స్థానికంగానే నివాసముంటూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య, క్రమశిక్షణ నేర్పించడంలో కిషన్ ప్రత్యేక ముద్ర వేశారు. ఐటీడీఏ చరిత్రలోనే తొలిసారిగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీశారు. వెనుకబడిన పిల్లలకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి విజయంలో కీలక పాత్ర పోషించారు.

**బడి రూపురేఖలు మార్చి..**
విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో తాజా కూరగాయలు అందించేందుకు పాఠశాలలో కిచెన్ గార్డెన్‌తో పాటు మోడల్ కిచెన్ షెడ్డును నిర్మించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పూలు, పండ్ల తోటలు పెంచి బడిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆయన నిరంతర శ్రమతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

**ప్రభుత్వ బడికే పంపించండి: సపావట్ కిషన్**
అవార్డుకు ఎంపికైన సందర్భంగా కిషన్ హర్షం వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులకు కీలక విజ్ఞప్తి చేశారు. "మీ పిల్లలను మన ప్రభుత్వ బడికే పంపించండి. చక్కటి క్రమశిక్షణ, విద్య, పరిశుభ్రమైన భోజనం, సురక్షిత నీరు అందించే బాధ్యత నాది. ప్రైవేట్ పాఠశాలలకు చేసే ఖర్చును పిల్లల ఖాతాల్లో పొదుపు చేస్తే వారి భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు.














# ఊకే శిరీష కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**ములకలపల్లి సెప్టెంబర్4 జనంసాక్షి :**
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఊకే శిరీష అత్యాచారం, హత్య ఘటనపై పలువురు స్పందిస్తున్నారు. ఈ క్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య చౌటుగూడెం గ్రామానికి చేరుకుని శిరీష కుటుంబ సభ్యులను పరామర్శించారు.శిరీష మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శిరీషకు జరిగిన ఘటనపై న్యాయం జరగాలని, బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి శిరోమణి, రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, జిల్లా నాయకురాలు నూపా సరోజిని, యదళ్లపల్లి సావిత్రి, సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, అమర్లపుడి రాము, పాత గుండాలపాడు సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శాత్రబోయిన వెంకటేశ్వర్రావు, పొడియం పెద రవి, కుర్సం ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల అభివృద్ధి పథంలో కాంగ్రెస్ పాయం వెంకటేశ్వర్లు

- ○సుమారు 72,000 పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు
- ○దాదాపు 25 లక్షలకు పైగా రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ..
- ○మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 60,487 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు..

**మణుగూరు, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎంతో అభివృద్ధి సాధించిందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం డివి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు... బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను లోటు బడ్జెట్ గా చేసింది. మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక మాపై నిందలు వేస్తున్నారు. బిఆర్ఎస్ శ్రేణులకు సూటి ప్రశ్న హామీల అమలు పేరుతో ఇప్పుడు రోడ్లెక్కుతున్న మీరు..మీ 10 ఏళ్ళ పాలనలో మీరిచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదనీ అడుగుతున్నాను. దళిత ముఖ్యమంత్రి చేస్తా అన్నారు.
ఇంటికో ఉద్యోగం ఇస్తా అన్నారు.

**మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు**

రామోజీ ఫిల్మ్ సిటీ ప్రజలకంకితం చేస్తామని,వ్యవసాయ పంటలకు మద్దతు ధర,నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు, నిరుపేదలకు డబులు బెడ్రూమ్ ఇల్లు,టీఎస్పీఎస్సీ ఉద్యోగాల క్యాలెండర్వారసత్వ రాజకీయలకు స్వస్తి,సింగరేణి కార్మికులకు రుణాలు, ఒక్కో నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగు నీరు, గిరిజనలకు 12 శాతం రిజర్వేషన్లు, ఒక్కో నియోజకవర్గానికి పాలిటెక్నిక్ కాలేజ్,రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ రాష్ట్రంలో నూతన యూనివర్సిటీలు ఏర్పాటు, వాటి అభివృద్ధి ఉద్యమకారులకే రాజకీయ అవకాశాలు మహిళా యూనివర్సిటీ, దాని అభివృద్ధి.వెటర్నరీ యూనివర్సిటీ, దానిఅభివృద్ధి.కాళోజీ యూనివర్సిటీ, దాని అభివృద్ధి.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు ఏజెన్సీ పొడు భూములకు పక్కా పట్టాలు నిరుద్యోగ భృతి 3016 ఇవన్నీ నెరవేర్చినప్పుడు ప్రతిపక్షాలుగా అడిగే హక్కు మీకు ఉంటుంది. 10 ఏళ్ళ పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయలేని మీరు కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 3 ఏళ్ళకే హామీలు అమలు అని రోడ్లు ఎక్కడం సిగ్గుమాలిన చర్య కాదా....?!.
వెయ్యి రోజుల అభివృద్ధి పథంలో కాంగ్రెస్:

**విదేశీ పెట్టుబడులు సాంకేతిక అభివృద్ధి:**

గ్లోబల్ సమ్మిట్ టీజీ ఐ పాస్ ద్వారా రాష్ట్రానికి రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులను రాబట్టింది. హైదరాబాద్ శివార్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, ఏరోస్పేస్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా "భారత్ ఫ్యూచర్ సిటీ" అనే నెట్-జీరో స్మార్ట్ సిటీని ప్లాన్ చేసింది. భూపరిపాలనను సులభతరం చేసేందుకు 'భూ-భారతి చట్టం', ఏ ఐ ఆధారిత 'భూ-మిత్ర' డిజిటల్ సేవలను ప్రవేశపెట్టింది.2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపింది. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

**విద్యా ఉపాధి రంగం:**

తొలి 1000 రోజుల్లోనే రికార్డు స్థాయిలో సుమారు 72,000 పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేసింది. యువతకు ఉపాధి నైపుణ్యాలు అందించేందుకు ప్రత్యేక స్కిల్స్ యూనివర్సిటీని, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసింది. నిరుపేద విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉమ్మడి గురుకుల పాఠశాలల నిర్మాణాన్ని ప్రారంభించింది.



**రవాణా రంగం :**

నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించడానికి సుమారు 122.9 కిలోమీటర్ల మేర 7 కారిడార్లతో మెట్రో విస్తరణ పనులను ప్రతిపాదించింది. హైదరాబాద్ చుట్టూ దాదాపు 360 కిలోమీటర్ల పొడవైన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణ పనులను వేగవంతం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 6,092 కిలోమీటర్ల మేర హ్యామ్ మోడల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టింది.

**వ్యవసాయ రంగ అభివృద్ధి:**

దాదాపు 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేసింది. వ్యవసాయ పెట్టుబడి సహాయం కింద రూ. 36,000 కోట్లకు పైగా నిధులను అందించింది. మునుపటి కంటే వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపినట్లు ప్రభుత్వం పేర్కొంది. సన్నబియ్యం పండించే రైతులకు బోనస్ కూడా ప్రకటించింది.

**మహిళా సాధికారత:**

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించగా, దీని ద్వారా మహిళలు 335 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారు.ఆర్థిక చేయూత కింద మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 60,487 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు రూ. 1,900 కోట్ల వడ్డీ సబ్సిడీని అందించింది. గృహజ్యోతి జ గ్యాస్ సబ్సిడీ కింద 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, .43 లక్షల కుటుంబాలకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. ఇల్లేని పేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణ పథకాన్ని (మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లు) ప్రారంభించింది.

**వైద్యం ఆస్పత్రుల నిర్మాణం:**

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తో ఉచిత వైద్య పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచింది. హైదరాబాద్ గోషామహల్‌లో రూ. 2,700 కోట్ల వ్యయంతో 2,000 పడకల ఉస్మానియా జనరల్ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని, సనత్‌నగర్, అల్వాల్, ఎల్‌బీ నగర్‌లలో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల పనులను వేగవంతం చేసింది.
అన్ని రంగాలలో అభివృద్ధి బాటలు వేసింది. మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు కురం రవి, సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం గడ్డపై సెప్టెంబర్ 12న ముస్లిం ఐక్య సంఘం జిల్లాస్థాయి భారీ బహిరంగ సభ



**మధిర, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 12, శనివారం నిర్వహించనున్న జిల్లాస్థాయి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మధిర నియోజకవర్గ ముస్లిం సమాజానికి ముస్లిం ఐక్య సంఘం పిలుపునిచ్చింది. సభకు సంబంధించిన పోస్టర్‌ను ఈరోజు మధిర జామియా మస్జిద్‌లో ముస్లిం ఐక్య సంఘం అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషాఅతి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ, ముస్లిం ఐక్య సంఘం ఆవిర్భావానికి మధిర గడ్డే పునాది అని, అందువల్ల కొత్తగూడెంలో జరుగుతున్న ఈ జిల్లాస్థాయి బహిరంగ సభతో మధిర నియోజకవర్గానికి ప్రత్యేకమైన అనుబంధం, బాధ్యత ఉన్నాయని పేర్కొన్నారు.మధిర నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి మస్జిద్ పరిధి నుంచి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి. కుటుంబాలకు, యువతకు, పెద్దలకు సభ సందేశాన్ని చేరవేయాలి. కొత్తగూడెం గడ్డపై మధిర నియోజకవర్గ ముస్లిం సమాజ ఐక్యత, క్రమశిక్షణ, చైతన్యం స్పష్టంగా కనిపించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న విద్యా, సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తు, సామాజిక చైతన్యం, సమాజ అభివృద్ధి మరియు రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం ఐక్యతే ప్రధాన బలం అని పేర్కొన్నారు. వ్యక్తిగత, గ్రామ, మండల భేదాలను పక్కనపెట్టి సమాజ ప్రయోజనాల కోసం ఒకే వేదికపై నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు.ఒక్కరి అడుగు చిన్నదిగా కనిపించవచ్చు; వేలాది మంది ఒకే లక్ష్యంతో ముందుకు నడిస్తే అది సమాజ శక్తిగా మారుతుంది. సెప్టెంబర్ 12న కొత్తగూడెం గడ్డపై మన ఐక్యతను, మన క్రమశిక్షణను, మన సామాజిక చైతన్యాన్ని చాటుదాం" అని మౌలానా షేక్ ముజాహిద్ పిలుపునిచ్చారు.సభను విజయవంతం చేయడం ప్రతి ముస్లిం ఐక్య సంఘం నాయకుడు, కార్యకర్త, సభ్యుడు తన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. గ్రామస్థాయి నుంచి విస్తృత ప్రచారం చేపట్టి, ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించి, యువతను మరియు ముస్లిం సోదరులను సమీకరించి మధిర నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా కృషి చేయాలని సూచించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, యువకులు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ఆపదలో పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండ

### మధిరలో రూ.6.50 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ







మధిర, సెప్టెంబర్ 4 (జనంసాక్షి): అనారోగ్యంతో ఆసుపత్రుల పాలైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న తరుణంలో సీఎం రిలీఫ్ ఫండ్ఆ కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పారుపల్లి విజయ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మధిర మండలంలోని దెందు కూరు, ఖాజీపురం, రొంపిమల్ల, అల్లి నాగారం, కంభంపాడు, రాయపట్నం, మహాదేవపురం, దేశినేనిపాలెం, చిలుకూరు, సిరిపురం, జాలిముడి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ.6 లక్షల 50 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు తీవ్ర ఆర్థిక భారంగా మారుతున్నాయని, అలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఆ కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా.. ఆపదలో ప్రభుత్వం తమకు అండగా ఉందనే భరోసాను కల్పిస్తోందని అన్నారు.పేద కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం అప్పులపాలు కాకుండా కొంతమేర ఆర్థిక భారాన్ని తగ్గించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి లబ్ధిదారుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ×మూవా వెంకయ్య బాబు, షేక్ జాకీర్ హుస్సేన్, ఫయాజ్, హనుమంతరావు, గొల్లమండల శీను, చల్ల శ్రీనివాసరెడ్డి, మైలవరం చక్రి, తన్నీరు రామకృష్ణ× తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

## కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

## కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయాం : గిద్దె రాజేష్

**చిలుకూరు, సెప్టెంబరు 04 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం చిలుకూరు మండలం బేతవోలులో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో నిర్వహిం చిన సదస్సు, వంటా-వార్పు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్, మహిళలకు నెలకు రూ.2,500, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటర్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయలేదన్నారు. సదరం క్యాంపుల నిర్వహణలో నిర్లక్ష్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పెరిగిందని




విమర్శించారు. నిత్యావసర వస్తువులు, మందుల ధరలు పెరిగి సామాన్యులపై భారం పడిందన్నారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను నిలిపివేశారని ఆరోపిం చారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు బస్సుల సంఖ్య తగ్గడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో రైతులు ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. గురు కులాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామని మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జానకిరామాచారి, మాజీ సర్పంచ్ తాళ్ళూరి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీ, గిద్దే రాజేష్, శ్రీనివాస్, వాసు, వీరయ్య, మైనార్టీ నాయకులు పాషా, షేక్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై నిరసనతో

# కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు

- మహిళలతో భారీ ర్యాలీ మండల కార్యాలయం ఎదురుగావంటా వార్పుతో నిరసన
- నడిరోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసన



**పెనుబల్లి సెప్టెంబర్ 4(జనంసాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్రంగా మోసం చేస్తోందని సత్తుపల్లి మాజీ ఎం ఎల్ ఏ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్యతీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. అలవికాని దొంగ హామీలపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వనీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండల కేంద్రంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సండ్ర నాయకత్వంలో పెనుబల్లి గెస్ట్‌హౌస్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వేలాది మంది మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రహదారిపై వంటా వార్పు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వనీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మండల బిఆర్ఎస్ నాయకులు గళమెత్తారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు గడిచినా ఆ హామీలను అమలు చేయలేదుఅని మండిపడ్డారు.

**పెనుబల్లి వేదికగా కార్యక్రమం విజయం పట్ల సండ్ర హర్షం**
పెనుబల్లి మండల కేంద్రం పెనుబల్లి వేదికగా జరిగిన భారీ నిరసన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ గళాన్ని బలంగా వినిపించడం పట్ల సండ్ర వెంకట వీరయ్య హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు, బీఆర్ఎస్ నాయకులకు ,కార్యకర్తలకు అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, బి ఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ అలేఖ్య వినీల్, మందడపు అశోక్ కుమార్, చెక్కిలాల లక్ష్మణరావు, చింత నిప్పు శ్రీనివాసరావు, పెనుబల్లి సర్పంచ్ బాణోత్ పాపా,చెలికాని నీలాద్రి బాబు. వంగా చిన్న పండు,ఎలమర్తి శ్రీనివాసరావు, కొప్పుల గోవిందరావు. ఎలమర్తి రాంబాబు. పెనుబల్లి బి ఆర్ఎస్ నాయకులు బొర్రా వెంకటేశ్వర్లు, మల్లెల సతీష్, కొప్పుల రాంబాబు, జిల్లెల్ల ఎర్రబ్బాయి, బండి వెంకటేశ్వర్లు, బజ్జూరు గోపి, పొట్లపల్లి నాగప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో సైబర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్..!

- పన్నెండు మ్యూల్ ఖాతాల గుర్తింపు..
- ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్టు..

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 04 (జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సైబర్ నేరాలపై ఖమ్మం పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అనధికార ఆర్థిక లావాదేవీల పై దృష్టి సారించి నిందితుల ఎత్తుగడలను చిత్తు చేస్తున్నారు. దీనిలో భాగంగానే ఖమ్మం నగరంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు కలిసి స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. గురు, శుక్రవారాల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పలు బ్యాంకుల్లో, ఏటీఎం సెంటర్లలో, పలు అనుమానిత ప్రాంతాల్లో దాడులు నిర్వహించి పాలు మ్యూల్ ఖాతాలను సీజ్ చేయడంతో పాటు ఇద్దరు నిందితులను అదుపులో తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ శిఖా గోయల్ శుక్రవారం సాయంత్రం వెల్లడించారు. ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లాలో సైబర్ నేరగాళ్లు పెట్రేగిపోతున్న నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకున్న పోలీసులు గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. మ్యూల్ ఖాతాలు, ఏటీఎంలు, చెక్కుల ద్వారా జరుగుతున్న ఆర్థిక లావాదేవీలు, వారి ఆర్థిక మార్గాలను ఆరా తీశారు. ఈ క్రమంలో బాదిన మురళీకృష్ణ, వడ్లమూడి సాయి నివాస్ మన ఇద్దరిపై అనుమానం వచ్చి వారి ఆర్థిక లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ మోసాలకు నిందితులిద్దరూ సహకరిస్తూ పన్నెండు మ్యూల్ ఖాతాలను ఓపెన్ చేసినట్లుగా గుర్తించారు. అదేవిధంగా జిల్లాలోని 30 బ్యాంకుల్లో మొత్తం 121 మ్యూల్ ఖాతాలను, 273 ఏటీఎంల ద్వారా జరుగుతున్న ఆర్థిక లావాదేవీలను, చెక్కుల ద్వారా రూ. 20000 కు మించిన విత్ డ్రాల్స్ ను పసిగట్టారు. ఆయా ఖాతాలు దేశంతో పాటు తెలంగాణలోని అనేక సైబర్ నేరాలకు అనుసంధానంగా ఉన్నట్లు నిర్ధారించారు. పోలీసుల విచారణలో మొత్తం రూ. 7.84 కోట్ల లావాదేవీలు జరగగా, వాటిల్లో రూ. 6.23 కోట్లు వివాదాస్పదమైనవిగా తేల్చారు. స్పెషల్ ఆపరేషన్ లో 40 మంది పోలీసు అధికారులతో కూడిన 11 బృందాలు విస్తృత తనిఖీలు జరపడం గమనార్హం. జిల్లాలోని ఎనిమిది పోలీస్ స్టేషన్ల పరిధిలో 25 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దీనికి సైబర్ క్రైమ్ ఎస్పీ బి సాయి శ్రీ సారథ్యం వహించగా, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బృందాలను సమన్వయ పరిచారు.

# హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలం

- ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులుఇబ్బందులు
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ అమలు పూర్తి కాలేదని, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి హామీలపై ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. గురుకుల పాఠశాలలు, విశ్వవిద్యాలయాల విద్యా వ్యవస్థను కాంగ్రెస్ బలహీనపరుస్తోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, ప్రవీణ్ రెడ్డి, వడ్త్య రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, టీవీఎన్ రెడ్డి, దస్రు నాయక్, కేసాని లింగారెడ్డి, రేటినేని వెంకటేశ్వర్ రావు, ముత్యాల సర్వయ్య, రాజనేని వెంకటేశ్వర్ రావు, వల్లపు రెడ్డి, కౌన్సిలర్స్, సర్పంచులు, మాజీ సర్పంచులు, అన్ని మండలాల అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ సూర్యాపేట మీదుగా వెళ్లేలా కృషి

## రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

సూర్యాపేట (జనంసాక్షి):
సూర్యాపేట ప్రజల చిరకాల వాంఛ అయిన బుల్లెట్ ట్రైన్, జాతీయ రహదారి 65కు సమాంతరంగా రైల్వే కారిడార్ కొరకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నితిన్ గడ్కరి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ల సహకారంతో సూర్యాపేట వాసిగా కృషి చేస్తానని మాజీ పార్లమెంటు సభ్యులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సిఐటియు నాయకులకు మద్దతు తెలిపి మాట్లాడారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పించాలని కోరిన సంగతి గుర్తు చేశారు. జాతీయ రహదారి 65కు సమాంతరంగా హైదరాబాద్, సూర్యాపేట, జగ్గయ్యపేట, అమరావతి మీదుగా చెన్నై, విశాఖ పట్టణాలకు సైంటిఫిక్ గా భూసేకరణ చేసి బుల్లెట్ ట్రైన్స్ సౌకర్యాన్ని కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులో భూముల రేట్లు పెంచడానికే అలైన్మెంట్ మార్చారని ఆరోపించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో చిట్యాలకు డ్రై పోర్ట్ ను కూడా మంజూరు చేయించానని గుర్తు చేశారు. బిజెపి తరఫున సూర్యాపేటకు రైల్వే సౌకర్యాన్ని కల్పించేలా సాధించి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ కారిడార్ సాధన సమితి కన్వీనర్ జానకి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బిజెపి జిల్లా నాయకులు చలమల్ల నరసింహ, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, గండూరి శంకర్, అఖిల పక్షాల నాయకులు, జర్నలిస్ట్ భూపతి రాములు, సట్టు నాగయ్య, సిఐటియు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులు జర్నలిస్టులతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ముఖ్యంగా జర్నలిస్టుల జీవితాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంట్లో ఈగల మోత బయట పల్లకీ మోత అన్న చందంగా మారిందని సమాజానికి, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో చాలా మంది జర్నలిస్టులు సరైన గుర్తింపు, ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత లేక దయనీయమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జర్నలిస్టుల సమస్యలు నెరవేరుస్తామని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేస్తామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి రాగానే జర్నలిస్టులను విస్మరించారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే జర్నలిస్టుల జీవితాలు బాగుపడతాయని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారన్నారు. అయినప్పటికీ జర్నలిస్టులకు సరైన గుర్తింపు పొందకపోవడం బాధాకరమన్నారు. కాలం ఒడిలో జర్నలిస్టుల జీవితాలు కరిగిపోతున్నాయి. పత్రికా యాజమాన్యాల కబంధ హస్తాల్లో నలిగిపోతున్నాయని ఎన్నో ఉన్నత చదువులు చదివి జర్నలిజం రంగాన్ని ఎంచుకొని పబ్లిక్ సర్వెంటుగా పనిచేస్తున్న ప్రభుత్వం నుండి సరైన గుర్తింపు లేదన్నారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో వివిధ హోదాలలో పనిచేస్తున్న వారు తమ ఆరోగ్యాలు సైతం లెక్క చేయ కుండా రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు తమ జీవితాలు అర్పిస్తున్నారు. కానీ మీడియా సంస్థలలో పని చేస్తున్న



వారిలో 90 శాతం పైగా దుర్లభమైన జీవితాన్ని అనుభవిస్తుండడం దురదృష్టకరం అన్నారు. చాలీ చాలని జీతాలతో పిల్లలను సరైన చదువులు చదివించుకోలేక సొంత ఇళ్ళు ఎలాంటి వ్యాపారాలు లేక ఆర్థికంగా జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అకస్మాత్తుగా తీవ్రమైన అనారోగ్యం చేస్తే తగిన వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఉద్యోగ రక్షణ లేక అష్ట కష్టాలు అనుభవిస్తున్నారన్నారు. జర్నలిస్టులు అకస్మాత్తుగా అకాల మరణం చెందుతుండడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళు కావస్తున్నప్పటికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు కార్డులు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం మాటిమాటికి గడువులు పెంచుతూ జర్నలిస్టుల జీవితాలను ఆగం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, జర్నలిస్టులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నికకడలేని నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలు నిత్యవసరాల ధరలు పెరగడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తెలంగాణాలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీలకు సమాంతరంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చి దానికి తగినన్ని నిధులు కేటాయించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే జర్నలిస్టులు వారి అనుబంధ సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హత ఉన్న అన్ని పత్రికల పాత్రికేయులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులకు సరైన గుర్తింపు ఇవ్వకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లడం కష్టం అన్నారు. పాత్రికేయుల ఓట్లతో గెలిచినవారు పాత్రికేయుల సమస్యలు పరిష్కరించడం వారి బాధ్యత అన్నారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే పాత్రికేయుల సమస్యలు మొదటగా పరిష్కరిస్తామని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు ఎవరు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని జర్నలిస్టులందరికీ అండగా ఉంటానని భీల్యా నాయక్ పేర్కొన్నారు.



# అడవి మద్దులపల్లిలో గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలి

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాల శ్రీను

**కామేపల్లి,సెప్టెంబర్ 4 (జనం సాక్షి):-** మండలంలోని అడవి మద్దులపల్లి గ్రామంలో గిరిజనులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలను ను ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సుమారు 50 గిరిజన కుటుంబాలు, 200 మంది ఓటర్లు దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత 20 ఏళ్లుగా పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు మారినా తమ తలరాతలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అడవి మద్దులపల్లి గ్రామంలో సరైన రహదారి సౌకర్యం లేక, తాగునీరు, విద్యుత్, విద్య మరియు వైద్య సదుపాయాలు అందక స్థానికులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు తరలించేందుకు 108 అంబులెన్స్ సేవలు కూడా లభించని స్థితిలో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. ఇటీవల అనారోగ్యంతో అత్యవసర పరిస్థితిలో ఉన్న నందిని అనే చిన్నారితో పాటు శివ అనే యువకుడికి తక్షణమే రక్తం దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. గిరిజన గ్రామాల సమస్యలను త్వరలోనే జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకెళ్తానని, గ్రామానికి తక్షణమే రహదారులు, విద్యుత్, మంచినీరు, వైద్య సదుపాయాలు సమకూరేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒక మహిళ బీఆర్ఎస్ ఆందోళనకు మద్దతు ప్రకటించింది. అనంతరం ఆమె ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ హయాంలో నాకు సొంత ఇల్లు కూడా ఇవ్వలేదని, పింఛన్ల పెంపు ఏమైందని, కొత్త పింఛన్లు ఎందుకు మంజూరు చేయడం లేదని, తులం బంగారం ఎక్కడ ఇస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కాంగ్రెస్ హయాంలో మహిళలను వృద్ధులను వికలాంగులను ఒంటరి మహిళలను మోసం చేసిందన్నారు. కేసీఆర్ పాలనలో పేదలకు ఎంతో మేలు జరిగిందని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే ప్రజలకు మేలు జరుగుతుందని స్వచ్ఛందంగా నిరసనలో పాల్గొన్న మహిళ వ్యాఖ్యలు అక్కడున్న వారిని ఆకట్టుకున్నాయి. అక్కడున్న మహిళలు ఆమె ప్రసంగానికి చెప్పట్లతో అలరించారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**



# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన

○మూడో రోజు దమ్మపేటలో వంటావార్పు.. ప్రభుత్వ తీరుపై నాయకుల ఆగ్రహం

○ఆరు గ్యారంటీల అమలుపై నిలదీసిన బీఆర్ఎస్ శ్రేణులు

**దమ్మపేట సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాలు,అశ్వారావుపేట నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి.నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం దమ్మపేట మండల కేంద్రం లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, అనేక హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారం లోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో తీవ్ర జాప్యం చేస్తోందని విమర్శించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు,పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

#### హామీల అమలుపై నిలదీసిన బీఆర్ఎస్

అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో దమ్మపేటలో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు హాజరయ్యాయి. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చినట్లు నాయకులు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని పేర్కొన్నారు.ఆరు గ్యారంటీ కార్డులు ఎక్కడ పెట్టుకోవాలి?"బీఆర్ఎస్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసిన ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలు విషయంలో ప్రభుత్వం ప్రజలను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు.గతంలో తాను ప్రశ్నించి నట్లుగా "ఆ ఆరు గ్యారంటీ కార్డులు ఇప్పుడు ఎక్కడ పెట్టుకోవాలి?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.





#### గ్రామస్థాయిలో ఉద్యమాన్ని విస్తరించాలని పిలుపు

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలను మండల, గ్రామస్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.దమ్మపేటలో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మండలస్థాయి ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# హామీలు గాలికి.. గ్యారెంటీలు గల్లంతు!

- కాంగ్రెస్ దగాపై ఖమ్మంలో హోరెత్తిన బీఆర్ఎస్ 'వంటా వార్పు'
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపుతో కదంతొక్కిన గులాబీ శ్రేణులు
- ఒక్కో మహిళకు ?82,500 బాకీ పడ్డ రేవంత్ సర్కారు!
- తులం బంగారం ఏదీ? ఉచిత స్కూటీలు ఏవీ?.. నేతల నిలదీత





**ఖమ్మం, (జనంసాక్షి):** అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నెరవేరుస్తా మంటూ నమ్మబలికిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల వేళ అరచేతిలో వైకుంఠం చూపి, గద్దెనెక్కాక ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం పాత ధర్నా చౌక్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన 'వంటా వార్పు' నిరసన హోరెత్తింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు, పార్టీ ముఖ్య నేతలు రోడ్డుపైనే పొయ్యిలు పెట్టి వంటలు చేస్తూ వినూత్న రీతిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తారు.

**మహిళల ఖాతాల్లో పైసలేవీ?**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కారుపై గులాబీ నేతలు నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు నెలకు ?2,500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్కో లబ్ధిదారురాలికి ఏకంగా ?82,500 వరకు ప్రభుత్వం బాకీ పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ ?4,000 చేస్తామని మోసం చేశారని, గతంలో కేసీఆర్ ఇచ్చిన ?4,000 దివ్యాంగుల పెన్షన్‌ను ?6,000కు పెంచుతామని చెప్పి ఓట్లు దండుకొని ఇప్పుడు చేతులెత్తేశారని దుయ్యబట్టారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆడబిడ్డలకు ఇస్తామన్న తులం బంగారం హామీని ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిందని, ఆ బకాయిలను వెంటనే లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. ?500కే గ్యాస్ సిలిండర్ అంటూ గొప్పలు చెప్పుకుని, తీరా సబ్సిడీ ఇవ్వకుండా సామాన్యుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చాక మొహం చాటేశారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు పుట్టగతులు ఉండవని నేతలు హెచ్చరించారు. ఈ నిరసన పోరులో పార్టీ ముఖ్య నేతలు పగడాల నాగరాజు, భీరెడ్డి నాగచంద్ర రెడ్డి, కర్నాటి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, దేవభక్తుని కిషోర్ బాబు, ఖమర్, మక్బుల్, కూరాకుల వలరాజు, జ్యోతిరెడ్డి, పల్లా రోజులీనా, పగడాల శ్రీవిద్య, బిక్కసాని ప్రశాంతి లక్ష్మి, జస్వంత్, మాటేటి అరుణ నాగేశ్వరావు, తోట రామారావు, బత్తుల మురళి, లక్ష్మి ప్రసన్న, షకీనాతో పాటు భారీ సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్ లకు ప్రోటోకాల్ ఇవ్వాలి

### రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్

**ఉప సర్పంచ్ ఎర్ల సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన బోట్ల**

**పెనుబల్లి, సెప్టెంబర్ 4(జనంసాక్షి)**

రాష్ట్రం లో ఉన్న ఉప సర్పంచ్ లకు ప్రోటోకాల్ ఇవ్వాలని రాష్ట్ర ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు బోట్ల కార్తీక్ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామంలో హార్ట్ ఎటాక్ తో చనిపోయిన ఉప సర్పంచ్ యడ్ల సుబ్బారావు కుటుంబాన్ని అయన శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉప సర్పంచ్ లకు సర్పంచ్ లతో సమానంగా అధికారికంగా ప్రోటోకాల్ ఇవ్వాలని గతంలో లాగ జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని శంకుస్థాపన, ప్రారంభోత్సవలలో శిలా పలకం పై ఉప సర్పంచ్ పేర్లు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అయన అన్నారు. వారికి నెలవారి గౌరవ వేతనం 5 వేల రూపాయలు అందచేయాలని కోరారు. వీటిని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో చర్చకు తీసుకువచ్చేలా పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఐనపనూరి సుహాసిని, మండల ఉప సర్పంచ్లు వెంకట రెడ్డి, రవి, ఆనంద రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, సర్పంచ్ రాజిన్ని రాంబాబు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం

### సీతారాంపురంలో వాటర్ ట్యాంక్ ప్రారంభం..

**ప్రజల దాహార్తి తీర్చేందుకు జల్లిపల్లి కుటుంబం ముందడుగు**

**గ్రామాభివృద్ధికి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలి: శ్రీరాముల సారంగపాణి**

**జల్లిపల్లి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అభినందనలు**



**దమ్మపేట సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడం.అభినందనీయమని ఎల్ఐసీ రిటైర్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీరాముల సారంగపాణి అన్నారు.దమ్మపేట పరిధిలోని సీతారాంపురం గ్రామంలో శుక్రవారం ఉదయం నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ ఏర్పాటు సీతారాంపురం గ్రామానికి చెందిన జల్లిపల్లి ఎర్ర రాములు?రాధమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు జల్లిపల్లి సుబ్బారావు, అప్పారావు, వెంకటేశ్వరరావు,రమణులు కలిసి వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు తాగునీటి అవసరాల్లో ఉపయోగపడేలా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన శ్రీరాముల సారంగపాణి మాట్లాడుతూ.. "ప్రజల అవసరాలను గుర్తించి, తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామానికి ఉపయోగపడే విధంగా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం గొప్ప సేవా భావానికి నిదర్శనం"అని అన్నారు.ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి సీతారాంపురం గ్రామం మరింత అభివృద్ధి చెందాలని,మౌలిక వసతులు మెరుగుపడేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు,దాతలు తమ వంతు సహకారం అందించాలని సారంగపాణి ఆకాంక్షించారు .గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకోవచ్చని పేర్కొన్నారు.వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసిన జల్లిపల్లి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.తల్లిదండ్రుల జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల రూపంలో చిరస్థాయిగా నిలిపేందుకు వారు తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమన్నారు.కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దల హాజరు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జల్లిపల్లి కిషోర్,నెల్లూరు గోపాల్‌రావు, కొండేటి సత్యనారాయణ,తోట శ్రీను,గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసిన జల్లిపల్లి కుటుంబ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి దాతలు,సేవా సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. సీతారాంపురంలో ఏర్పాటు చేసిన ఈ వాటర్ ట్యాంక్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు గోపాల్ కృష్ణా,తోట రాంబాబు,గుర్రాల రాంబాబు జల్లి పల్లి చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను దగా చేసిందని నిరసిస్తూ.. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ 'సమరభేరి' కార్యక్రమాన్ని శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ సభలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి, నాయకురాలు పాల్వాయి స్రవంతి తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.సభలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రసంగిస్తూ.. రైతులకు యూరియా సకాలంలో అందక, వర్షాలు లేక పత్తి చేలు ఎండిపోతుంటే అన్నదాతల కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**చండూరు, జనంసాక్షి**

## తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజు



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని మాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి, లింగాల.కమల్ రాజు విమర్శించారు. వంద రోజులలో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని బి.ఆర్.ఎస్, పోరుబాట లో భాగంగా శుక్రవారం ఎర్రుపాలెం రింగ్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయి వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎర్రుపాలెం లో ఈ సందర్భంగా జరిగిన సభలో కమల్ రాజు మాట్లాడుతూ ప్రతి మహిళను కోటీశ్వరులను చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వారి భార్యలను మాత్రమే కోటీశ్వరులుగా చేసుకున్నారని విమర్శించారు.కేసీఆర్ పేదింటి ఆడపడుచులకు మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసి లక్షల మంది ఆడబిడ్డలకు పెళ్లి చేస్తే కాంగ్రెస్ పార్టీ తులం బంగారం ఇస్తామని చెప్పి ఓట్లు వేపించుకొని గ్రాము బంగారం కూడా ఇవ్వలేదు అని అన్నారు.ప్రతి మహిళకు నెలకు 2500 చొప్పున ఇస్తామన్నారు కానీ ఇవ్వలేదు భాకీ కార్డు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ను నిలదీయాలని మహిళకు పిలుపు నిచ్చారు.ఈ ప్రభుత్వం లో అందరూ మోసం చేయబడ్డారు.అని మంత్రులు మాత్రం అవినీతి లో పోటీ పడుతున్నారు.అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యన్నం.శ్రీనివాస రెడ్డి, శ్రీపాలశెట్టి. తిరుపతిరావు, మాజీ సర్పంచ్, యరమల.రేణుకారెడ్డి, కృష్ణారెడ్డి, శేగిరెడ్డి.శ్రీకాంత్ రెడ్డి, శీలం.కవిత, బొర్రా.నరసింహా రావు, కుదుములు.మల్లికార్జున రెడ్డి, అనుమోలు.సాంబశివ రావు, కోట. శ్రీనివాస రావు, సర్పంచ్ లు కోటిరెడ్డి, లాలయ్య, బెంజమిన్, మాజీ ప్రజాప్రతినిధులు, మస్తాన్ వవలీ, బాబు సాహెబ్, సంక్రాంతి కృష్ణారావు, గూడూరు. రమణారెడ్డి, గద్దల.శ్రీనివాస రావు, కూరపాటి. నాగేశ్వరావు కొల్లు శ్రీనివాస రావు గోపాల, రావు కాశేశ్వరావు, రామచంద్ర రావు, తోట శ్రీనివాస రావు, పూర్ణ చంద్రా రెడ్డి, బ్రహ్మ రెడ్డి, సింహాద్రి, వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ సాధనే లక్ష్యంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తాం

## సామూహిక జలదీక్షలో పాల్గొన్న నాయకులు



సూర్యాపేట (జనంసాక్షి): ఎన్నో దశాబ్దాలుగా రైల్వే సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న సూర్యాపేట ప్రజల కోసం వచ్చిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చే కుట్రపై అఖిలపక్షాల ఆధ్వర్యంలో తిరుగుబాటు కొనసాగిస్తామని జాతీయ రహదారి వెంట బుల్లెట్ ట్రైన్ కొనసాగించడమే లక్ష్యంగా ఉద్యమాలు చేస్తామని బుల్లెట్ ట్రైన్ కారిడార్ అఖిలపక్షాల పోరాట కన్వీనర్ ప్రొఫెసర్ జానకి రెడ్డి అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సద్దలచెరువులో జరిగిన సామూహిక జలదీక్ష లో పాల్గొని ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం సూర్యాపేటకు వచ్చే బుల్లెట్ ట్రైన్ దారి మళ్లించుటకు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా మొదటి అలైన్మెంట్ బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 కు సమాంతరంగా కొనసాగేలా ప్రకటించాలని కోరారు. ఆలస్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర రాజధానితోపాటు దేశ రాజధాని లో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. సూర్యాపేట ఉద్యమాలను తక్కువ అంచనా వేయవద్దని, సూర్యాపేట ఉద్యమాలే రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన సంఘటనలు ఇక్కడ ఉన్నాయన్నారు. బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా అలైన్మెంట్ వెంటనే ప్రకటించాలని, లేనిచో ఉద్యమం ఉధృతంగా మారుతుందని అన్నారు. సద్దల చెరువు వద్ద సుమారు 200 మందితో సామూహిక జల దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు పెద్దిరెడ్డి రాజా, డాక్టర్ రామ్మూర్తి, జుట్టుకొండ సత్యనారాయణ, ధర్మార్జున్, డేవిడ్ కుమార్, మట్టిపెల్లి సైదులు, చల్లమల్ల నరసింహ, జర్నలిస్టు భూపతి రాములు, బూర మల్సూర్ గౌడ్, యాదగిరిరావు, పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, వీరేంద్ర, స ట్టు నాగయ్య, వెలుగు వనిత, సకినాల కృష్ణ, నేరెళ్ల మధు, ముప్పాని కృష్ణారెడ్డి, రమాకాంత్, మధు బండపల్లి శ్రీనివాస్, కిరణ్, జానీ, శ్రీనివాస్, తన్నీరు వాసు, వేల్పుల వెంకన్న, మంగ్య నాయక్, డాక్టర్ రమేష్, డాక్టర్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



## అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

సూర్యాపేట(జనంసాక్షి): అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి, మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్ సమీపంలో అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, అడ్తీలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ముక్రం, మార్కెట్ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ అధ్యక్షుడు తుడి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల రవి, ఉప్పల నరసింహారావు, ఇమ్మడి శ్రీనివాస్, సోమ సోమేశ్వరరావు, బోనగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం



సూర్యాపేట(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో నూతనంగా శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయ ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామని శ్రీ లక్ష్మీనరసింహ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల గురునాథం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, యాగశాల ప్రవేశము, దీక్షాధారణ, సాయంత్రం వాస్తు హోమం, రెండవ రోజు సెప్టెంబర్ 6న ఉదయం పంగావ్యాధి వ్యాసం, సాయంత్రం బలిహరణ, మంత్ర పుష్పము మూడవరోజు సెప్టెంబర్ 7న సోమవారం ఏకాదశి పుణ్యతిథి యందు ఉదయం పదకొండు గంటల 32 నిమిషాలకు దుర్గాదేవి, సత్తెమ్మ, మల్లేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, గణపతి, నంది, కీర్తి ధ్వజ, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవములు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటేశ్వర్లు, తల్లాడ వెంకటేశ్వర్లు, మంచాల రంగయ్య, గుండా రమేష్, గజ్జల రవీందర్, వీర్లపాటి వెంకటేశ్వర్లు, నూనె యుగంధర్ వివరించారు. ఈ మూడు రోజుల ప్రారంభ ప్రతిష్టాపన మహోత్సవాలకు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బీజేపీ మహిళా మోర్చాలో వలిగొండకు ప్రాతినిధ్యం





వలిగొండ, సెప్టెంబర్ 4(జనంసాక్షి) యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ మహిళా మోర్చా కమిటీలో వలిగొండ మండలానికి ప్రాధాన్యం దక్కడం సంతోషకరమని బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ తెలిపారు. జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా మందుల లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చిన్నం అంజమ్మ నియమితులయ్యారు. నూతనంగా పదవులు పొందిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. వారికి జిల్లా, మండల బీజేపీ నాయకులు అభినందనలు తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ యువ రైతు దుర్మరణం



పెద్దవూర సెప్టెంబర్ 4 (జనంసాక్షి) చేతికందే దశలో ఉన్న పంటకు నీళ్లు పెట్టడానికి వెళ్లి, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రూపంలో ఒక యువ రైతును ప్రమాదం బలితీసుకున్న విషాదకర సంఘటన పెద్దవూర మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనుముల మండలం కొట్టాల గ్రామానికి చెందిన బైరు రామలింగయ్య (25, తం/నీ వెంకటేశ్వర్లు, కులం: ముదిరాజ్) పెద్దవూర మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో చామకూరి చిన్న లింగారెడ్డికి చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని సాగుచేస్తున్నాడు. గురువారం రాత్రి సుమారు 9.00 గంటల సమయంలో రామలింగయ్య తన స్నేహితుడు కొప్పేరి నాగరాజుతో కలిసి చేనికి నీరు పెట్టడానికి పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ బోరు మోటార్ పనిచేయకపోవడంతో, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరా ఉందో లేదో తనిఖీ చేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రామలింగయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే స్పందించిన స్నేహితుడు నాగరాజు, రామలింగయ్య తండ్రి వెంకటేశ్వర్లుకు మరియు గ్రామస్తులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహాన్ని పరిశీలించి, నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి తండ్రి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పెద్దవూర సబ్ ఇన్స్పెక్టర్ (ఎ) జె. గోపాల్ రావు తెలిపారు. 25 ఏళ్ల యువకుడు అకాల మరణం చెందడంతో కొట్టాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## ఉపాధ్యాయుడు సంతోష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి

**రూ. 5,000 ఆర్థిక సాయం అందజేసిన పాఠశాల మాజీ కరస్పాండెంట్ సామ భూపాల్ రెడ్డి**



మోటకొండూరు, సెప్టెంబరు 4(జనంసాక్షి): మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గల మానస విద్యా మందిర్ పాఠశాలలో 12 సంవత్సరాలుగా గణిత ఉపాధ్యాయుడిగా సేవలందించి, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నీర్నేముల సంతోష్ మృతి పట్ల పలువురు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మాజీ కరస్పాండెంట్ శ్రీ సామ భూపాల్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా సంతోష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరుకున్నారు. పాఠశాలకు సంతోష్ అందించిన సేవలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## బీబీనగర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



బీబీనగర్ (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేశారంటూ బీబీనగర్ మండల కేంద్రంలోని శుక్రవారం బీఆర్ఎస్ యూత్, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 34 నెలలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లిన ప్రభుత్వం ఈ రోజు నాటికి తన హామీలను అమలు చేయలేదని నేతలు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమిరె శ్రీకాంత్, కొలను వాణి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్, మాజీ ఎంపీటీసీ టం టం భార్గవ్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు జక్కి నగేష్ టిఆర్ఎస్వి డివిజన్ ఉపాధ్యక్షుడు ఎండి మున్న, మండల యూత్ నాయకులు ఆకుల సాయి, దేవరకొండ శ్రీనివాస్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, షేక్ హుస్సేన్, ఉప్పలయ్య, రాజశేఖర్ రెడ్డి, రాజేశ్వర్ రమేష్ నాయక్, మధు గౌడ్. గోపి గౌడ్ టంటం గణేష్. తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 4(జనంసాక్షి) జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని 7వ వార్డులో ఎం ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులతో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, హైకోర్టు అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరూరి యోగానంద చారి , ఉప సర్పంచ్ కమటం స్వర్ణలతరాజుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంగ శ్రీనివాస్ గౌడ్, మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్ గౌడ్, వార్డు సభ్యులు మండల ప్రవీణ్య, వల్లాల ఖాజ, బొల్లం సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిడి సత్యనారాయణ, జెర్రిపోతుల సోమయ్య, బందారు నారాయణ, ఎల్లంల కొమిరెల్లి, కుంభం సురేష్, రాజ్ కుమార్, సందీప్పు, బద్రి, మధు, రవి, అశోక్, సురేష్, సురేష్, ప్రశాంత్, ప్రమోద్, ఉపేందర్ శివ, బాలస్వామి, రవీందర్, శ్రీకాంత్, నరేష్, విక్రమ్, నాగరాజు, సాయి, కిరణ్, యల్లమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..

## తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడిగాకట్టా సతీష్

కోదాడ (జనంసాక్షి): తెలుగుదేశం పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడిగా కట్టా సతీష్ నియమితులయ్యారు. శుక్రవారం మాజీ ఇన్‌ఛార్జి ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ నాయకుల సమావేశంలో కోదాడ



పట్టణ అధ్యక్షుడిగా కట్టా సతీష్, ప్రధాన కార్యదర్శిగా సంపేట బాలకృష్ణలను నాయకులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి కోదాడ ప్రాంతంలో టిడిపికి బలమైన కేడర్ ఉందని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీ యువతను భాగస్వామ్యం చేస్తూ పార్టీని మరింత క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు కట్టా సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కోదాడ పట్టణంలో అన్ని వార్డ్ ల్లో కమిటీలను ఏర్పాటు చేసి టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాతులూరి గురవయ్య, జనపనేని కృష్ణారావు, కోదే వాసు, పిట్టల శోభన్ బాబు, గోపాలరావు, ముంద్ర రవి, కోదాటి గురవయ్య, శ్రీనివాస్ గౌడ్, శ్రీ వత్సవ, జంగిలి గోపి, శ్రీమన్నారాయణ, ఏటుకూరి సురేష్, రేవంత్ రెడ్డి, నరేష్ రెడ్డి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు యూత్ కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు గా అవిశెట్టి మధు

మోత్కూరు సెప్టెంబర్ 4 (జనంసాక్షి) మోత్కూరు యూత్ కాంగ్రెస్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు గా అవిశెట్టి మధును నియమించారు. మోత్కూరు పట్టణంలోని



ఆర్యవైశ్య భవనంలో యూత్ కాంగ్రెస్ మోత్కూరు మండల అధ్యక్షులు ఎరసానిపల్లి సందీప్, మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మధుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అవిశెట్టి మధు మాట్లాడుతూ. యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు గా తనను నియమించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ నాగేష్, కురుమిళ్ల ప్రమీల రాములు, మార్కెట్ డైరెక్టర్ ఎం.డి. సమీరుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, మండల నాయకులు తండ సత్తయ్య, దుర్గయ్య, పొడిచేడు మండల అధ్యక్షులు నిమ్మల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలకుంట్ల శ్రీను, బిసు రాహుల్, బుషిపాక నరేష్, బొల్లపెల్లి శ్రావణ్, ఎడ్ల రఘు, సాయి, అన్నపు గోపి, కొలిపాక ఉపేందర్, అన్నెపు సురేష్, బుర్ర శ్యాంప్రసాద్, దోడ వెంకటేష్, ఉదయ్, తొట్ల వెంకటేష్, దోరపల్లి బుగ్గరాములు, కోళ్ల శివ, మచ్చగిరి, రమేష్, అవిశెట్టి అఖిల్, పూసల కార్తీక్, నూనెమెంతుల సాయి హర్షిత్, టంగుటూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీల అమలుకు బీఆర్ఎస్ సమరశంఖం

గుర్రంపోడు: సెప్టెంబర్ 04 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం



గుర్రంపోడులో భారీ ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని, 'బాకీ కార్డులు' అందజేస్తామని తెలిపారు. ఇస్లావత్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు రూ. 2,500, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ వంటి హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా, యువజన విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రామన్నపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి): అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఓ వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. రామన్నపేట ఎస్సై గోపాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నాగు కృష్ణయ్య (60) అనే వ్యక్తి కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు. 1వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు పొలం దగ్గర పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కామినేని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉండగా గురువారం రాత్రి సుమారు 8:20 గంటలకు మృతి చెందాడు. అనారోగ్య సమస్యల కారణంగా మనస్తాపానికి గురై పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

### ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వల్లా ప్రవీణ్ రెడ్డి, కేతావత్ భీల్యా నాయక్, వడ్త్య రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, టీవీఎన్ రెడ్డి, దస్రు నాయక్, కేసాని లింగారెడ్డి, రేటినేని వెంకటేశ్వర్ రావు, ముత్యాల సర్వయ్య, రాజనేని వెంకటేశ్వర్ రావు, వల్లపు రెడ్డి, రామావత్ తులసిరామ్ నాయక్, కౌన్సిలర్స్, సర్పంచులు, మాజీ సర్పంచులు, అన్ని మండలాల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నీళ్లు లేక ట్యాంకర్లతో నీటిని పొయిస్తున్న రైతు మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)

సెప్టెంబర్ (04) జనంసాక్షి : మండలం లోని తిమ్మాపురం గ్రామంలో బోరుబావులలో నీళ్లు తగ్గిపోవడం, విద్యుత్ లోవోల్టేజ్ వల్ల, విద్యుత్ కోతల వలన, వర్షాలు కురవక పోవడం వల్ల చేతికి అందివచ్చే సమయంలో



నీళ్లు లేకపోవడంతో ట్యాంకర్లతో వరిపంటకు నీటిని పోయిస్తున్న రైతు తిమ్మాపురం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ తుమ్మల మహేందర్ రెడ్డి. కనీసం రోజుకు 40-50 ట్యాంకర్ల నీటిని పోయిస్తున్నను అని రైతు మహేందర్ రెడ్డి ఆవేదనతో తెలిపారు. భూమిలో నీటి లెవల్ తగ్గిపోయింది. దానికి తోడు విద్యుత్ కోతలు వలన, విద్యుత్ వచ్చిన లోవోల్టేజ్ వలన మోటార్లు సక్రమంగా నడవలేకపోవడం వలన వరికి నీరు సరిపోవడం లేనందున ట్యాంకర్లతో నీటిని వరిపంటకు తడపడం జరుగుతుందని అన్నారు. అయినను సరిపడా నీటిని అందించలేక పోతున్నామనీ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్..

### మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం

రామన్నపేట, సెప్టెంబర్ 4 (జనంసాక్షి): రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పోచబోయిన మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. అనివార్య కారణాల వల్ల తాను



రాలేకపోయినా మృతుని అంత్యక్రియల నిమిత్తం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, పర్నాటి మాధవరెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి, పినికెసి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అన్ని అనుమతులు పరిశీలించిన

# తర్వాతే తవ్వకాలు జరపాలి

మేళ్లచెరువు మండలం జనం సాక్షి

మేళ్లచెరువు మండలంలోని వెంకట్రాంపురం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1116లో సుమారు50 నుండి 70 ఎకరాల భూమిలో మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లి వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణం పేరుతో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కు మట్టిని తరలిస్తున్నారని వారు పేర్కొంటున్నారు.

ఈ విషయంపై రెవెన్యూ, మైనింగ్ అధికారులకు సమాచారం అందడంతో గురువారం అధికారులు తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని తనిఖీ చేశారు. మైనింగ్ శాఖ ఏ.డీ. రఘుబాబు, ఏ.డీ.ఏ. రమారాజు, స్థానిక రెవెన్యూ అధికారులు కలిసి సర్వే నంబర్ 1116లో పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు సర్వే నంబర్‌లో మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అధికారులు గుర్తించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు తనిఖీలు నిర్వహించి అనుమతులు లేవని స్పష్టం చేసినప్పటికీ, శుక్రవారం మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో అధికారుల హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా తవ్వకాలు కొనసాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్ అధికారులు సర్వే నంబర్ 1116లో భూమి వివరాలతో పాటు మైనింగ్ పర్మిషన్లు, ల్యాండ్ పర్మిషన్లు, రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ఇతర లైసెన్సులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అన్ని అనుమతులు ఉన్నట్లు నిర్ధారించిన తర్వాతే మట్టి తవ్వకాలకు అనుమతి ఇవ్వాలని, లేకపోతే తక్షణమే తవ్వకాలను నిలిపివేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

